‘పది’లో మెరిసిన విద్యాకుసుమాలు

- ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు

పట్టుదలతో చదివా..



ఆర్థిక స్థోమత బాగా లేక పోవడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నా. నా తల్లిదండ్రి నాపై పెట్టుకున్న నమ్మ కాన్ని వమ్ము చేయకుండా పట్టుదలతో చదువుతున్నా. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఎస్ఎస్‌సీలో ఉత్తమ మార్కులు సాధించా. భవిష్యత్‌లో సివిల్స్ సాధించాల న్నదే నా లక్ష్యం. – సాయిచరణ్‌తేజ్ (579), జెడ్పీహెచ్ఎస్, కొల్లూర్

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవుతా..



నా తల్లిదండ్రి పడుతున్న కష్టాలను చూసి మరింత కసిగా చదివాను. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా ప్రజల సొమ్ము దోచుకుంటు న్నారు. నూతన టెక్నాలజీతో సైబ ర్ నేరాళ్లకు అడ్డుకట్ట వేసేందుకు సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కావా లన్నదే నా లక్ష్యం.

– అమృత (576), మండల టాపర్, బాలానగర్

పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటా..



హాస్టల్‌లో ఉంటూ చదువు కున్నా. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపితమైంది. మారు మూల గ్రామంలో కనీస సౌకర్యాలు సైతం లేని ప్రాంతంలో పుట్టిన తనకు మంచి అవకాశాలు వస్తే ఇంజినీరింగ్ రంగంలో రాణిస్తాను. పుట్టిన ఊరికి తనవంతుగా సేవలు అందించి రుణం తీర్చుకుంటా. – సిద్దూ నాయక్ (560), జెడ్పీహెచ్ఎస్, యన్మన్‌గండ్ల

సాక్షి నెట్‌వర్క్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. జడ్చర్ల మండలంలో 13 జెడ్పీహెచ్ఎస్‌లు, ఒక కేజీబీవీ నుంచి 770 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 700 మంది ఉత్తీర్ణత సాధించారు. 91 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాదేపల్లి బాలికల జెడ్పీహెచ్ఎస్‌లో శ్రీవిద్య 565 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. బాదేపల్లి బాలుర హైస్కూల్‌లో అనన్య 563, బాలికల ఉర్దూమీడియం హైస్కూల్‌లో రబియా సిద్దిఖీ 563, గంగాపురం జెడ్పీహైస్కూల్‌లో శ్రీలేఖ 552, జడ్చర్ల హైస్కూల్‌లో కళ్యాణి 549, పెద్ద ఆదిరాలలో జి.నవీన్ 534, జడ్చర్ల కేజీబీవీలో నందిని 531, కోడ్గల్‌లో అఖిల్‌కుమార్ 515, పోలేపల్లిలో వరలక్ష్మి 514, అలూరులో శ్రావణ్‌కుమార్ 512 మార్కులతో టాపర్లుగా నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ మంజులాదేవి శాలువాతో సత్కరించి అభినందించారు.

■ బాలానగర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో పెబ్బేరు మండలం కంచారావుపల్లికి చెందిన అమృత 576 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

■ రాజాపూర్ కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో విద్యార్థిని హన్సిక 537 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. రాజాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 76 మంది విద్యార్థులకు గాను 73 మంది, తిర్మలాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 60 మందికి గాను 58మంది, రంగారెడ్డిగూడ జెడ్పీహెచ్ఎస్‌లో 37 మందికి గాను 35 మంది ఉత్తీర్ణత సాధించారు.

■ భూత్పూర్ మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో 90శాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థినులు శ్రేయారెడ్డి 579, శృతి 593, స్వాతి 571, వైష్ణవి 571 మార్కులు సాధించారు. కేజీబీవీలో 97శాతం ఉత్తీర్ణత పొందగా.. విద్యార్థిని పి.పల్లవి 546 మార్కులు సాధించింది. కొత్త మొల్గర ఉన్నత పాఠశాలలో విద్యార్థిని బుషీరా బేగం 549 మార్కులతో టాపర్‌గా నిలిచింది. తాటిపర్తి జెడ్పీహెచ్ఎస్‌లో 91శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. విద్యార్థిని సుచిత్ర 542 మార్కులు సాధించింది. కర్వెన జెడ్పీహెచ్ఎస్‌లో పాఠశాలలో 94శాతం ఉత్తీర్ణత సాధించారు.



జడ్చర్ల మండల టాపర్లు శ్రీవిద్య, రబియా సిద్దిఖీలను అభినందిస్తున్న ఎంఈఓ మంజులాదేవి



శ్రేయారెడ్డి (579)



శృతి (573)



వైష్ణవి (571)



స్వాతి (571)



శివాని (570)

■ నవాబుపేట మండలంలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. చౌడూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. పోమాల్, కొల్లూర్ పాఠశాలల్లో 95 శాతానికి పడిపోయాయి. కారుకొండ పాఠశాలలో గతేడాది 89 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ఈసారి 95 శాతానికి మెరుగుపడింది. ఇప్పటూర్‌లో 88శాతం, నవాబుపేటలో 85, లింగంపల్లిలో 84, కూచూర్‌లో 83, కేజీబీవీలో 98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కొల్లూరు విద్యార్థి సాయిచరణ్ 579, యన్మన్‌గండ్ల విద్యార్థి సిద్దు 560, నవాబుపేట విద్యార్థిని అనూష 540 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.

■ మిడ్జిల్ మండలంలో 242 మంది విద్యార్థులకు గాను 184 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. మిడ్జిల్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు శైలజ 522, అక్షిత 519 మార్కులతో టాపర్లుగా నిలిచారు. వస్పుల ఉన్నత పాఠశాలలో 66 శాతం, మిడ్జిల్ కేజీబీవీలో 89 శాతం, అయ్యవారిపల్లిలో 76 శాతం, బోయిన్‌పల్లిలో 74శాతం ఉత్తీర్ణత సాధించారు.

■ కోయిల్‌కొండ మండలంలో 498 మంది విద్యార్థులకు గాను 486 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటాజీ తెలిపారు. కోయిల్‌కొండ బీసీ గురుకుల విద్యార్థి శ్రీకాంత్ 576, చంద్రాస్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీరాములు 536 మార్కులతో టాపర్లుగా నిలిచారు.

■ మహమ్మదాబాద్ మండలంలో 98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. నంచర్ల గురుకుల విద్యార్థులు మంజులాబాయి 560, పల్లవి 557, చరిత 553, శృతి 551, కేజీబీవీ విద్యార్థిని 551 మార్కులతో సాధించారు. కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది.

■ హన్వాడ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకులాల్లో 479 మంది విద్యార్థులకు గాను 420 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంజేపీ బీసీ బాలికల గురుకుల విద్యార్థిని శివాని 570 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. గురుకులంలో 99 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సల్లోనిపల్లి, గొండ్యాల్, వేపూర్(ఉర్దూమీడియం), హన్వాడ (ఉర్దూమీడియం) జెడ్పీహెచ్ఎస్‌లలో వందశాతం ఫలితాలు నమోదయ్యాయి. అత్యల్పంగా టంకర జెడ్పీహెచ్ఎస్ 56శాతం ఫలితాలతో చివరి స్థానంలో నిలిచింది. ఇక్కడ 32మంది విద్యార్థులకు గాను 18 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. మునిమోక్షం జెడ్పీహెచ్ఎస్‌లో 99శాతం, కేజీబీవీలో 93శాతం ఉత్తీర్ణత సాధించారు. హన్వాడ జెడ్పీహెచ్ఎస్‌లో 85 శాతం, కొత్తపేటలో 81శాతం, ఇబ్రహీంబాద్‌లో 62శాతం, చిన్నదర్పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 71శాతం ఉత్తీర్ణత నమోదైంది.

■ మూసాపేట మండలం పోల్కంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మూసాపేటలో 52 మందికి గాను 51 మంది, నిజాలాపూర్‌లో 19 మందికి 17 మంది, వేములలో 47 మందికి 39 మంది, జానంపేటలో 54 మందికి 43 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

■ అడ్డాకులలో 109 మంది విద్యార్థులకు గాను 93 మంది, రాచాలలో 34 మందికి 29 మంది, కన్మనూర్‌లో 18 మందికి 15 మంది, పొన్నకల్‌లో 33 మందికి 29 మంది, శాఖాపూర్‌లో 24 మందికి 23 మంది, కందూర్‌లో 40 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించారు.

డాక్టర్ కావాలని ఉంది..



సర్కారు బడిలో చదివిన తనకు ప్రభుత్వం మంచి అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్నా. భవిష్యత్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి మారుమూల గ్రామాల్లో పేదలకు సేవలు చేయాలని ఉంది. ఇందుకోసం మరింత కష్టపడి చదువుతా.
– చందన (557), జెడ్పీహెచ్ఎస్, యన్మన్‌గండ్ల

టీచర్ అవుతా..



మా ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతోనే మంచి మార్కులు సాధించాను. ఇంకా బాగా చదువుకుని భవిష్యత్‌లో టీచర్ కావాలని ఉంది. పేద చిన్నారులకు మెరుగైన విద్య అందించి మంచి ఉన్నతస్థాయికి చేర్చేందుకు కృషిచేస్తా.
– అనూష (540), జెడ్పీహెచ్ఎస్, నవాబుపేట

ఐఏఎస్ కావడమే లక్ష్యం..

నేను సివిల్స్ సాధించి ఐఏఎస్ కావాలన్నదే లక్ష్యం. అందుకోసం ఇప్పటినుంచే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నాను. ఎస్ఎస్‌సీ లో 565 మార్కులు సాధించడంలో తల్లిదండ్రులతో పాటు గురువుల ప్రోత్సాహం మరువలేనిది.
– శ్రీవిద్య (565), జెడ్పీహెచ్ఎస్, బాదేపల్లి

గ్రూప్-1 సాధిస్తా..



గ్రూప్-1 సాధించి ఉన్నత ఉద్యోగంతో తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలని ఉంది. అందుకోసం కష్టపడి చదువుతున్నాను. పదో తరగతిలో మంచి మార్కులు రావడం సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు.
– అనన్య (563), జెడ్పీహెచ్ఎస్, బాదేపల్లి

అమ్మానాన్న కలలను నిజం చేస్తా..



అమ్మానాన్న కలలు నెరవేర్చేందుకు కష్టపడి చదువుతున్నా. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఎస్ఎస్‌సీలో 573 మార్కులు సాధించాను. భవిష్యత్‌లో ఇంజినీరు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ఇంటర్‌లో ఎంపీసీ గ్రూపు తీసుకుని నా కలలు సఫలం చేసుకుంటాను.
– డి.అక్షయ (573), గురుకుల పాఠశాల, చిట్టిబోయిన్‌పల్లి

లక్ష్య సాధనకు కృషి..



డాక్టర్ అయి పేదలకు మంచి వైద్యం అందించడమే నా లక్ష్యం. ఇందుకోసం ఇప్పటి నుంచే కష్టపడి చదువుతున్నా. ఎస్ఎస్‌సీలో మంచి మార్కులు రావడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపా ధ్యాయుల సహకారం మరువలేనిది.
– జి.పూజిత (568), గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కోడ్గల్

దేశాభివృద్ధికి పాటుపడతా..



కష్టపడి చదువుతున్నా. నా ఫలితం వెనుక ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంది. చదువులో ఉన్నతంగా రాణించి ఐఏఎస్ కావడమే లక్ష్యం. ఎంతో మందిని విద్యావంతులను చేసి దేశాభివృద్ధికి పాటు పడతాను.
– మంజులాబాయి (560), గురుకుల పాఠశాల, నంచర్ల

బసవేశ్వరుడి బోధనలు ఆదర్శప్రాయం

స్టేషన్ మహబూబ్‌నగర్/జడ్చర్ల టౌన్/గండేడ్: నేటి తరానికి బసవేశ్వరుడి బోధనలు ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బసవ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని బసవేశ్వరుడి విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ విజయేందిర బోయి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజ గమనాన్ని ప్రభావితం చేసే విధంగా బసవేశ్వరుడు తన సొంత ఒరవడితో కొత్త ధర్మాన్ని సృష్టించారన్నారు. అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలు, ఆచారాలను బసవేశ్వరుడు తీవ్రంగా ఖండించారన్నారు. సమాజ నిర్మాణంలో ఆయన దార్శనీకత, నాయకత్వం ఇన్ని శతాబ్దాల తర్వాత కూడా స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. కలెక్టర్ విజయేందిర మాట్లాడుతూ.. వీరశైవ సంప్రదాయాన్ని మహాజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడు అని అన్నారు. ఆయన మహా మానవతావాది, సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, నాయకులు సీజే బెనహర్, గుండా మనోహర్, ప్రవీణ్‌కుమార్, బీసీ సంక్షేమశాఖ అధికారిణి ఆర్.ఇందిర పాల్గొన్నారు.



బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్ విజయేందిర

■ జడ్చర్ల పట్టణంలో బసవేశ్వరుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో గణేశ్ మందిరం, తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు చేశారు. గణేశ్ మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ కిషోర్, వీరశైవ లింగాయత్ నాయకులు బి.రవిశంకర్, ధృవ బాద్మి, రజనీకాంత్, కార్తిక్, అమర్నాథ్, కిరణ్‌కుమార్, సురేశ్, బాబన్న పాల్గొన్నారు.

■ అందరూ ఒక్కటేనని.. తారతమ్య బేధాలు వద్దని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు బసవేశ్వరుడు అని సత్యసాయి సేవాసమితి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివమల్లప్ప తెలిపారు. గండేడ్ మండలంలోని వెన్నాచేడ్‌లో బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ భద్రయ్య, ఏఎంసీ డైరెక్టర్ చిన్నస్య, ఆశన్న పులీందర్‌రెడ్డి, వజ్రపతి పాల్గొన్నారు.

ఫలితాల్లో ‘లిటిల్ స్కాలర్స్’ ముందంజ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎస్ఎస్‌సీ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థులు ముందంజలో నిలిచారు. విద్యార్థులు సురేంద్ర చక్రవర్తి 580, బిందుప్రియ 577, భువనకృతి 576, అభినయ 561, ఐమాన్ హిబాతుల్లా 554 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జలజం అరుంధతిరాయ్ అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గోటూర్ రవీందర్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న లిటిల్ స్కాలర్స్ పాఠశాల యాజమాన్యం

‘దక్ష’ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని దక్ష స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రంగం ఆంజనేయులు మాట్లాడుతూ.. విద్యార్థులు రిదా ఆఫ్షిన్ 576, వర్షిత్ 576, సి.బృంద 563 మార్కులు సాధించినట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు మొదటి నుంచి మెరుగైన ఫలితాలు సాధిస్తూ.. విజయమార్గంలో పయనిస్తున్నారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరుణశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దక్ష స్కూల్ డైరెక్టర్ ఆంజనేయులు

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

మహబూబ్‌నగర్ క్రైం: వేసవి సెలవుల్లో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలను అరికట్టేందుకు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ విభాగం స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భగవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీలను విస్తృతంగా చేపట్టారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన కేసుల్లో వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలు నడపడం అనేది పూర్తిగా బాధ్యతతో కూడిన చర్య అని అన్నారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో ‘రెయిన్‌బో’ ప్రభంజనం



మహ్మద్ హుస్సేన్



సామ్యూల్ విక్టర్



మెహరీన్ ఫాతిమా

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లాకేంద్రంలోని రెయిన్‌బో స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు మహ్మద్ హుస్సేన్ 575, సామ్యూల్ విక్టర్ 572, మెహరీన్ ఫాతిమా 571, కుందన ప్రియ 570 మార్కులు సాధించారు. వీరితో పాటు 100శాతం ఉత్తీర్ణత సాధించారని, 61 శాతం మంది 500 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు మార్కులు సాధించిన విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి ప్రిన్సిపాల్ మమత , వైస్ ప్రిన్సిపాల్ నరేష్‌లు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

సత్తా చాటిన ‘అపెక్స్’ విద్యార్థులు



కొల్లి అక్షిత



జశ్వంత్‌యాదవ్



సమీరతబస్సుమ్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని అపెక్స్ పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాల్లో పైచేయి సాధించారు. పాఠశాల విద్యార్థులు కొల్లి అక్షిత 568, జశ్వంత్‌యాదవ్ 566, సమీర తబస్సుమ్ 555 మార్కులు సాధించగా.. మిగతా విద్యార్థులు 100 శాతం ఫలితాలను సాధించినట్లు యాజమాన్యం శివజ్యోతి పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు పోటీ పరీక్షల్లో రాణించగలిగే విధంగా సిద్ధం చేయడం వల్ల మంచి ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



హన్వాడ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని డీసీసీ జనరల్ సెక్రెటరీ టంకర కృష్ణయ్య యాదవ్, మండల అధ్యక్షుడు మహేందర్ అన్నారు. బుధవారం హన్వాడ - దొర్రితండా బీటీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చొరవతో దొర్రితండా బీటీరోడ్డు నిర్మాణానికి ఎస్టీఎస్‌డీఎఫ్ నిధులు రూ. 2.24 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చడంతో పాటు ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ధర్మానాయక్, నాయకులు యాదవరెడ్డి, కిషన్ నాయక్, రాజు, బాబునాయక్, వినోద్ పాల్గొన్నారు.

తీగలపల్లిలో ఆధ్యాత్మిక శోభ



నవాబుపేట: మండలంలోని తీగలపల్లిలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో రెండు రోజులుగా దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆంజనేయస్వామి, ధ్వజస్తంభం, నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠించారు. అదే విధంగా ఇప్పోనిబావి గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు నారాయణ, భీమయ్య, చెన్నయ్య, జంగయ్య, బాలకిష్టయ్య, నారాయణగౌడ్, ఆశన్న, ఇప్పోనిబావి రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

వృద్ధులకు కళ్లద్దాల పంపిణీ



జడ్చర్ల టౌన్: సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న ఆర్ఎస్‌డబ్ల్యూఏ వృద్ధాశ్రమంలో ఆరుగురికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఇటీవల ఆశ్రమంలో నిర్వహించిన కంటి చికిత్స శిబిరంలో కళ్లద్దాలు అవసరమైన వారిని గుర్తించి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు నయీమొద్దీన్, సభ్యులు శంకర్‌బాబు, బుచ్చిరెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.